# బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద ఆర్డీవో తనిఖీలు




ఎర్రుపాలెం : వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఖమ్మం ఆర్డీవో గణేశ్, అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్డీవో

ఎర్రుపాలెం, అక్టోబర్10: ఎర్రుపాలెం, రాజుపాలెం, గోసవీడు చెక్‌పోస్టుల వద్ద మంగళవారం ఖమ్మం ఆర్డీవో జీ.గణేశ్, ఏసీపీ సీసీఎస్ రవి ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆర్డీవో గణేశ్ మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును సీజ్ చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మధిర సీఐ వసంత్‌కుమార్, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషాశారద, ఎస్సై ఎం.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్లు, అక్టోబర్10: సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వైరా ఏసీపీ రెహమాన్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా వాహనాలలో డబ్బు, మద్యం వంటి వాటిని తరలించడం నేరమన్నారు. ప్రతి వాహనదారుడు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేసే సమయంలో పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష నగదు పట్టివేత

ఎర్రుపాలెం, అక్టోబర్10: ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న లక్ష రూపాయల నగదు పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. విజయవాడకు చెందిన కొణతం జనార్దన్‌రెడ్డి ఎటువంటి ఆధారాలు లేకుండా లక్ష రూపాయలను తరలిస్తుండగా ఎర్రుపాలెం గాంధీబొమ్మసెంటర్ వద్ద తనిఖీల్లో భాగంగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై ఎం.సురేశ్ తెలిపారు.

ముదిగొండ అక్టోబర్ 10 : సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. 3.57 లక్షల నగదును పోలీసులు మంగళవారం సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల నియమావళి అమలు లోకి వచ్చిన నేపథ్యంలో మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. అటుగా వచ్చిన కార్‌ను తనిఖీ చేయగా భారీగా నగదు ఉండగా సరైన పత్రాలు చూపక పోవడంతో సీజ్ చేశారు. పట్టుబడిన నగదు రూ. 3.57 లక్షలు ఉందని, సరైన పత్రాలు చూపిస్తే నగదు తిరిగి ఇస్తామని అన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ

చింతకాని, అక్టోబర్ 10 : పందిళ్లపల్లి గ్రామం వద్ద ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ద్విచక్రవాహనాలు, కార్లు తదితర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఏ వ్యక్తి వద్ద అయినా రూ.50 వేలకు పైన నగదు ఉంటే సరైన ధృవపత్రాలు లేనిచో నగదును సీజ్ చేసే అధికారం తమకు ఉన్నదని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నగదుతో ఎస్సై



చింతకాని : వాహనం వద్ద తనిఖీ చేస్తున్న ఎస్సై

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డీఈవో




సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సోమశేఖరశర్మ

చింతకాని, అక్టోబర్ 10 : ప్రభుత్వ విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఉన్నతి, ఎఫ్ఎల్ఎన్ తదితర భోదనాంశాలపై ఉపాధ్యాయులు పట్టు సాధించాలని, ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతున్నదని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన హెచ్ఎంల సమావేశంలో మాట్లాడుతూ మన ఊరు–మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగయ్యాయన్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, వంట సిబ్బందికి వేతనాలు ఎప్పటికప్పుడు పడేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, సూచించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి భానుప్రకాశ్, ఎంఎన్‌వో వీరపనేని శ్రీనివాసరావు, కాంప్లెక్స్ హెచ్ఎం భాగవతుల వెంకటేశ్వరశర్మ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జడ్పీ చైర్మన్ పరామర్శ

మధిరటౌన్, అక్టోబర్ 10: మధిర పట్టణంలోని ఎస్సీకాలనీకు చెందిన గద్దల ప్రసంగి మంగళవారం మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న జడ్పీచైర్మన్, నాయకులు

## వ్యవసాయాధికారిగా సరిత



బోనకల్లు, అక్టోబర్10: రఘునాథపాలెంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.సరిత తిరిగి బోనకల్లు వ్యవసాయాధికారిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిప్యూటేషన్‌పై పనిచేసిన శరత్‌బాబు బదిలీ అయ్యారు. రైతులు పంటల సాగు, వారి సమస్యలపై ఎటువంటి సందేహాలున్నా సంప్రదించాలని సూచించారు.

## ప్రతిఒక్కరూ సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

ఎర్రుపాలెం, అక్టోబర్10: ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలో మంగళవారం యూడైస్ ఫెసియల్ యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అధునాతన సాంకేతిక నైపుణ్యాన్ని పొందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూడైస్ , ఫేషియల్‌యాప్‌పై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టిందన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బీ.మురళీమోహన్‌రావు, జీవీఎం రాజు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఆర్‌వో

బోనకల్లు, అక్టోబర్10: రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్‌వో) పున్నం చందర్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై అఖిలపక్ష నాయకులతో మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి ఘర్షణలకు తావివ్వకుండా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లైతే వారిపై కేసులు నమోదు చేస్తారని, మండల వ్యాప్తంగా ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో బయ్యావరపు అశోక్, ఎస్సై సాయికుమార్, ఆర్ఐ లక్ష్మణరావు, అఖిలపక్ష నాయకులు చేబ్రోలు మల్లికార్జునరావు, వెంగళ ఆనందరావు, దొండపాటి నాగేశ్వరరావు, భద్రూనాయక్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ముదిగొండ, అక్టోబర్ 10 : మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామ శివారు వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గడ్డి కోసం ఓ మహిళ పొలానికి వెళ్లగా అక్కడ పక్కనే బావిలో నీటిపై మృతదేహం తేలుతుండడం చూసి భయపడి పక్క పొలాల్లో పనిచేస్తున్న వారికి విషయం చెప్పింది. వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి అన్నం ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. చనిపోయింది పురుషుడనీ సుమారు 40 ఏళ్ల వయసు ఉంటుందని, ఎడమ చేతిపై వి దుర్గ అని పచ్చబొట్టు ఉందరిచ ఎవరికైనా వివరాలు తెలిస్తే తెలిపాలని ఎస్సై నరేశ్ తెలిపారు. ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

చింతకాని, అక్టోబర్ 10 : రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సోమా నాగేశ్వరరావు ఈ నెల 6వ తేదీ నుంచి కనిపించడం లేదంటూపోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 6వ తేదీ ఉదయం ఖమ్మం కూలీకి వెళ్తానంటూ ఇంటి నుంచి వెళ్లిన నాగేశ్వరరావు ఇంటికి తిరిగి చేరుకోలేదు. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో నాగేశ్వరరావు కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సంఘం కృషి



మాట్లాడుతున్న అఫ్జల్ హసన్

మధిర, అక్టోబర్ 10: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్జల్ హసన్ అన్నారు. మధిర తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సుందర్శన్, మల్లారెడ్డి అధ్యక్షతన మధిర ఎంపీడీవో కార్యాలయ మీటింగ్‌హాల్‌లో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులు డీఏ, హెచ్ఆర్ఏ, పీఆర్సీ అమలుపై ఉద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారని చెప్పారు. భవిష్యత్‌లో ఉద్యోగుల న్యాయమైన హక్కులైన పేస్కేల్ సీపీఎస్ రద్దు, డీఏల సాధనకు కేంద్ర సంఘం నాయకుల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శాబాసుజ్యోతి, నాయకులు వెంకటరెడ్డి, సవర్జన్‌పాల్, శివ, స్వప్న, బుద్దా రామకృష్ణ, ఫిరంగి శ్రీను, గులాం అఫ్జల్, వై.శ్రీనివాసరావు, అఖిల, జ్యోత్స్న, లక్ష్మణరావు, పద్మావతి, ఉష, కొండలు తదితరులు పాల్గొన్నారు.